పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

అలనాటి ఉపాధ్యాయులతో చిన్నమండవ పూర్వ విద్యార్థులు

చింతకాని, సెప్టెంబర్ 29: మండల పరిధిలోని చిన్నమండవ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఒకేచోట కలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. అనంతరం నాటి పదో తరగతి బ్యాచ్‌లో మృతి చెందిన సహచర విద్యార్థి అశోక్ కుటుంబానికి రూ.25వేల నగదు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తుపాకుల ఉపేందర్, మోర్ల మాధవ్, గుండల శేఖర్, ఉపేందర్, ఉమారాణి, ఉషారాణి, హైమారాని, లక్ష్మి, అశ్వని తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో కొదుమూరు విద్యార్థుల ప్రతిభ

చింతకాని, సెప్టెంబర్ 29 : ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పరుగు పందెం, లాంగ్‌జంప్ విభాగాల్లో మండలంలోని కొదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి రన్నింగ్, లాంగ్‌జంప్ తదితర క్రీడా అర్హత పోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో ఆర్ శరణ్య, డీ ఈశ్వర్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా పోటీల నిర్వాహకులు ఇద్దరు విద్యార్థులకు మెమోంటో, ప్రశంసాపత్రం అందించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఎంఈవో వీరపనేని శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు కృష్ణయ్య అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమ పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు విద్యార్థులు ఎంపికవుతున్నారని తెలిపారు.

వేద పాఠశాలకు ఐరన్ టేబుల్ బహూకరణ

వైరాటౌన్, సెప్టెంబర్ 29: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుతుంబాక ఇంద్రాణి వేద పాఠశాలకు ఐరన్ టేబుల్‌ను బహూకరించారు. అనంతరం వేద పాఠశాలలో వేద పాఠశాల ఆచార్య దంపతులకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు గడియారం బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో సెక్రెటరీ అబ్బూరి రమేష్, చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత హనుమాయమ్మ, చెరుకూరి శ్రీనివాసరావు, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

హోరాహోరీగా లారీ అసోసియేషన్ ఎన్నికలు

అధికార పార్టీ ప్యానల్‌కు చుక్కెదురు

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 29: సత్తుపల్లి లారీ అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా జరగగా అధికార పార్టీకి చెందిన ప్యానల్‌పై రావి నాగేశ్వరరావు ప్యానల్ ఘనవిజయం సాధించింది. వారం రోజుల నుంచి ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు జనరల్ ఎలక్షన్ తలపించేలా ప్రచారం నిర్వహించడంతో పాటు, ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని శక్తులను ఉపయోగించినా అధికార పార్టీకి ఈ ఎన్నికలో పరాభవం తప్పలేదు. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 4 గంటల వరకు జరిగాయి. అనంతరం ఓట్ల లెక్కింపును ప్రారంభించి ఫలితాలు వెల్లడించారు. ఎన్నికల్లో మొత్తం 411 ఓట్లు ఉండగా 389 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడు రావి నాగేశ్వరరావుకు 238 ఓట్లు రాగా ప్రత్యర్థి పీ.ఎల్.ప్రసాద్‌కు 148 ఓట్లు వచ్చాయి. 90 ఓట్ల మెజార్టీతో రావి నాగేశ్వరరావు గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా ఎస్.కే.ఖలీల్‌కు 235 ఓట్లు రాగా ప్రత్యర్థి పీ.కోటిరెడ్డికి 150 ఓట్లు రాగా, 85 ఓట్ల మెజార్టీతో ఖలీల్ గెలుపొందాడు. ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి రమేష్‌రెడ్డికి 217 ఓట్లు రాగా ప్రత్యర్థి పీ.ఎల్.ప్రసాద్‌కు 168 ఓట్లు లభించగా 49 ఓట్లతో రమేష్‌రెడ్డి గెలుపొందాడు. సహాయ కార్యదర్శి పాలకుర్తి దాసుకు 223 ఓట్లు రాగా ప్రత్యర్థి ఎం.గోపాలకృష్ణకు 160 ఓట్లు లభించాయి. దీంతో దాసు 63 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. కోశాధికారిగా ఎస్.కే.మౌళాలికి 212 ఓట్లు రాగా ప్రత్యర్థి నీలగిరి విజయ్‌కుమార్‌కు 166 ఓట్లు లభించగా 46 ఓట్ల అధిక్యతతో మౌళాలి గెలుపొందాడు. గెలుపు అనంతరం రావి నాగేశ్వరరావు ప్యానల్ అభ్యర్థులు మాట్లాడుతూ.. లారీ యజమానుల సంక్షేమం కోసం తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని రెండేళ్ల పాటు పనిచేస్తామని వారు తెలిపారు. పోలీసుల సమక్షంలో పటిష్ట బందోబస్తు మధ్యలో జరిగిన ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా సత్తుపల్లి న్యాయవాదులు బాషా, రాముతో పాటు, సత్తుపల్లి ప్రముఖులు ముకరం వ్యవహరించారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

ఖమ్మం రూరల్‌లో 78,539 మంది ఓటర్లు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను మండల అధికారులు ఖరారు చేశారు. మండలంలోని మొత్తం 31 పంచాయతీల్లో 312 వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 78,539 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 40,807 మంది, పురుషులు 37,728 మంది ఉన్నారు. అత్యధికంగా పెద్దతండా పంచాయతీలో 11,738 మంది, అత్యల్పంగా దారేడు గ్రామంలో 691 మంది ఓటర్లు ఉన్నారు. ఆరెకోడు గ్రామంలో 957 మంది, ఆరెకోడు తండాలో 704 మంది, ఆరెంపులలో 1739 మంది, బారుగూడెంలో 1452 మంది, చిన్నవెంకటగిరిలో 4851 మంది, చింతపల్లిలో 1478 మంది, దారేడులో 691 మంది, ఏదులాపురంలో 9022 మంది, గొల్లగూడెంలో 1097 మంది, గోళ్లపాడులో 2291 మంది, గుదిమళ్లలో 3190 మంది, గూడూరుపాడులో 1357 మంది, గుర్రాలపాడులో 1545 మంది, కాచిరాజుగూడెంలో 1844 మంది, కామంచికల్‌లో 2224 మంది, కస్నాతండాలో 1069 మంది, కొండాపురంలో 1718 మంది, మద్దులపల్లిలో 1791 మంది, మంగళగూడెంలో 2385 మంది, ముత్తగూడెంలో 2550 మంది. ఎంవెంకటాయపాలెంలో 3700 మంది, పడమటితండాలో 1232 మంది, పల్లెగూడెంలో 2162 మంది, పెద్దతండాలో 11,738 మంది, పోలేపల్లిలో 3825 మంది, పొలిశెట్టిగూడెంలో 1583 మంది, పొన్నెకల్‌లో 1610 మంది, తల్లంపాడులో 3481 మంది, తనగంపాడులో 935 మంది, తెల్దారుపల్లిలో 3510 మంది, తీర్థాలలో 1218 మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవల 12 పంచాయతీలతో ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను కలెక్టర్ పంపించిన విషయం పాఠకులకు తెలిసిందే. మున్సిపాలిటీ ఏర్పాటైతే, మండలంలో మిగిలిన 19 పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. ఓటరు తుది జాబితాను అధికారులు పంచాయతీలవారీగా విడుదల చేశారు. దీంతో మున్సిపాలిటీ ఏర్పాటవుతుందా..? పాత పద్ధతిలోనే ఎన్నికలు జరుగతాయా..? అనే చర్చ మండలంలో జోరుగా సాగుతున్నది.

వరద బాధితులకు సోలర్ సిస్టం పంపిణీ

సోలార్ పవర్ కిట్స్ అందజేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, సెప్టెంబర్ 29 : మున్నేరు వరద బాధితులకు అభిబత్తుల విల్లు బుర్న్ న్యూజెర్సీ వారు ఆదివారం పలు కుటుంబాలకు సోలార్ సిస్టం కిట్స్ అందజేశారు. దీనికి నగర మేయర్ పునకొల్లు నీరజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, వినయ్, శ్రీనివాస్, బంగారం, అరవింద్ పాల్గొన్నారు.

లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

లేజర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మేయర్ నీరజ

రఘునాథపాలెం, సెప్టెంబర్ 29 : దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్‌ను నగర మేయర్ పునకొల్లు నీరజ ఆదివారం ప్రారంభించారు. దసరా సెలవుల్లో చిన్నారులతో కలిసి ఆహ్లాద వాతావరణంలో లేజర్ ఎగ్జిబిషన్‌లో సందడిగా గడపవచ్చునని మేయర్ సూచించారు. 45రోజులపాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌లో అనేకరకాల ఈవెంట్స్‌తో పాటు పలు స్టాల్స్ ఉన్నట్లు తెలిపారు. కార్పొరేటర్ కమర్తపు మురళి, పాలెపు వెంకటరమణ, బుడిగెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటమైసమ్మ జాతర ఆహ్వాన పత్రిక విడుదల

ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న నిర్వాహకులు

కారేపల్లి, సెప్టెంబర్ 29: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ జాతర నిర్వహణకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆలయంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఆలయ ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాసశర్మ, దేవాదాయశాఖ సిబ్బంది పగడాల మోహన్‌కృష్ణ, మూడు మోహన్, పర్సా సాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేలకు చేయూతనివ్వాలి

పాతబట్టల కేంద్రానికి దుస్తులు అందిస్తున్న దాతలు

మధిర, సెప్టెంబర్ 29: నిరుపేదలకు ప్రతిఒక్కరూ చేయూత అందించాలని మధిర బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఈల ప్రోలు శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆరోగ్య మిత్ర లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రానికి ఆర్యవైశ్య ప్రముఖులు చలువాది శ్రీనివాసరావు, కుందుకూరి వెంకటేశ్వరరావు, గుర్రం రాము, ముత్తినేని గోపాలరావు, ములకలపల్లి రాధాకృష్ణ, చలువాది నాగభూషణం వారి వద్ద నిరుపయోగంగా ఉన్న దుప్పట్లు, దుస్తులు, ఇతర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఈలప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణానికి చాలామంది నిరుపేదలు వాళ్ల అవసరానికి అనుగుణంగా దుస్తులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరి ఇబ్బందులను గుర్తించిన సామాజిక కార్యకర్త లంకా కొండయ్య సేకరించిన బట్టలను అందజేయడం అభినందనీయమన్నారు.

రగ్బీ శిక్షణ కేంద్రం ప్రారంభం

ముదిగొండ, సెప్టెంబర్ 29: జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రగ్బీ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. సాంప్రదాయ క్రీడలే కాక ఇతర క్రీడలను ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో రగ్బీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికల్లో పథకాలు రావాలంటే చిన్నప్పటి నుంచే శిక్షణ ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లోనూ ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, రగ్బీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాంకిశోర్

కారేపల్లి, సెప్టెంబర్ 29: ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం (ఏఐబీఎస్ఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన భూక్యా రాంకిశోర్‌నాయ నియమితులయ్యారు. దీనికి సంబంధించిన నియామకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు సభావత్‌రాజునాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాంకిశోర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మైన్స్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి నిధులివ్వాలి

కారేపల్లి, సెప్టెంబర్ 29: విశాఖ స్టీల్‌ప్లాంట్ అనుబంధ పరిశ్రమ మాదారం డోలమైట్ మైన్స్ సంస్థ పరిసర గ్రామాల్లో అభివృద్ధికి విశాఖ స్టీల్‌ప్లాంట్ నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండల మాదారంలో జరిగిన మహాసభల్లో వారు మాట్లాడారు. అనంతరం మాదారం 1,2 శాఖల కార్యదర్శులుగా పాపినేని నాగేశ్వరరావు, జీ.వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కే.నరేంద్ర, వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తుమ్మోజు రామ్మూర్తి, జడల నాగేశ్వరరావు, కోటయ్య, వెంకటఅప్పారావు, రంగారావు పాల్గొన్నారు.

'ఎంవీ పాలెం మండలం ఏర్పాటు చేయాలి'

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29: మండలంలోని ఎం.వెంకటాయపాలెం(ఎంవీ పాలెం) కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని ఎంవీ పాలెం పంచాయతీ కార్యాలయంలో ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశం విజ్ఞప్తి చేసింది. రూరల్ మండలంలోని 12 పంచాయతీలతో ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటుకు కలెక్టర్ ప్రతిపాదనలు పంపడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన పంచాయతీలతో ఎం.వెంకటయపాలెం కేంద్రంగా మండలాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజులపాటు అన్ని గ్రామాల్లో పర్యటించి, ఎంవీ పాలెం మండల ఏర్పాటు డిమాండుకు ప్రజల మద్దతు కూడగట్టాలని, కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలవాలని సమావేశం నిర్ణయించింది. గుర్రం అచ్చయ్య, దొండేటి సత్యం, కుర్రా వెంకన్న, గంగవరపు రత్నాకర్‌రావు, మందపల్లి నాగమణి, బి.రాయుడు, నాగండ్ల ఉపేందర్, వై.వెంకట్రామయ్య, నండ్రా ప్రసాద్, కోలిచలం మాధవరావు, పడిగల ఉపేందర్, మోహన్‌రావు, పసంగుల చందర్‌రావు, వెంకటేశ్వర్లు, శీలం సుదర్శన్, నాగరాజు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29: మండలంలోని వరద బాధిత శ్రీవైష్ణవ కుటుంబాలకు రాష్ట్ర చిత్తాద శ్రీవైష్ణవ సంఘం నాయకులు ఆదివారం నిత్యావసర సరుకులు, దుప్పట్లు తదితరాలను అందించారు. రాష్ట్ర అధ్యక్షుడు అశ్వపురం వేణుమాధవ్, నాయకులు తలసి సత్యనారాయణ, ధర్మపురి శ్రీనివాస్, కేశవపట్నం నర్సింహస్వామి, తిరునగరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ లీగల్ అడ్వైజర్‌గా వెంకటరత్నం

వెంకటరత్నం

రఘునాథపాలెం, సెప్టెంబర్ 29 : రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ లీగల్ అడ్వైజర్‌గా మండల పరిధి మంచుకొండ కాంప్లెక్స్ సీఆర్‌పీ తాళ్లపల్లి వెంకటరత్నం ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో భాగంగా వెంకటరత్నం నియామకం జరిగింది. రాష్ట్ర కమిటీలో వెంకటరత్నానికి చోటు దక్కడం పట్ల మండలానికి చెందిన సీఆర్‌పీలు సంతోషం వ్యక్తం చేశారు.

స్కాలర్‌షిప్ నమోదుకు కొత్త మార్గదర్శకాలు

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 29 : 2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలో అర్హులైన ఎస్సీ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదుకు కేంద్రం నూతన విధానాలకు అనుగుణంగా ఈ-పాస్ వెబ్‌సైట్‌లో మార్పులు చేసినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా ఉపసంచాలకులు కే సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ప్రకారం అర్హులైన విద్యార్థి పేరు ఎస్ఎస్‌సీ మెమోలో ఉన్న విధంగానే ఆధార్‌లోనూ ఉండాలన్నారు. విద్యార్థి ఆదాయ పరిమితి రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఎస్సీ విద్యార్థులు గమనించి ఏవైనా మార్పులు ఉంటే మీసేవా కేంద్రంలో సరి చేసుకోవాలని సూచించారు.

మహిళలపై పెరుగుతున్న వేధింపులు

బోనకల్లు, సెప్టెంబర్ 29: బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై రోజు రోజుకు దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గోవిందాపురం-ఎల్ గ్రామంలో ఆదివారం జరిగిన ఐద్వా మండల మహాసభలో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మాచర్ల భారతి, బండి పద్మ, పయ్యావుల ప్రభావతి, కోలేటి అరుణ, కర్ల కుంట దేవమణి, బంధం వెంకటరాజ్యం, నోముల వెంకటనర్సయ్య, మాదినేని లక్ష్మీ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

కానిస్టేబుల్ కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 29 : అనారోగ్యంతో మృతిచెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ బానోతు కోటేశ్వరరావు కుటుంబానికి ఉమ్మడి జిల్లాకు చెందిన తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది రూ.2.40 లక్షలు ఆర్థిక సాయం అందించారు. తమతో ఎంతో అప్యాయంగా కలిసిమెలిసి ఉన్న తోటి ఉద్యోగి కుటుంబానికి తోటి మిత్రులు మేమున్నామనే భరోసా కల్పించారు. ఆదివారం కూసుమంచి మండలం రావిచెట్టుగూడెంలోని కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. 2003 బ్యాచ్ కానిస్టేబుళ్లు బెల్లం సత్యనారాయణ, మామిడాల శ్రీను, మల్లేశ్ గజేందర్, రాజు, విజయ్, కృష్ణ, రామయ్య, సోమరాజు, పకీర ఉన్నారు.

గ్యాస్ సబ్సిడీ బాండ్ల అందజేత

రఘునాథపాలెం, సెప్టెంబర్ 29 : ఖమ్మం నగరం 2వ డివిజన్ పాండురంగాపురంలో గృహజ్యోతి పథకంలో భాగంగా మంజూరైన గ్యాస్ సబ్సిడీ బాండ్ల పంపిణీ ఆదివారం జరిగింది. స్థానిక కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. నాగమణి, జయ, మాధురి, శాంతి, స్థానిక పెద్దలు శీలం శ్రీను, డేగల ఉపేందర్, మల్లేశం పాల్గొన్నారు.

ధరలు అదుపు చేయడంలో కేంద్రం విఫలం

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 29: దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నిత్యావసర ధరలు అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, ధరలు తగ్గించి సామాన్యులపై భారాన్ని తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీజేఎయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో జరిగిన సంఘం బీకేఎయు డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఏమీ కొనలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే ధరలు పెరిగి ఇబ్బంది పడుతుంటే మరలా ఇప్పుడు వంట నూనెలు, పప్పులు అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు పెంచి వెన్నువిరిచారని, వెంటనే ధరలు తగ్గించి సామాన్యులపై పడుతున్న భారాన్ని తగ్గించాలని కోరారు. ఇమ్మడిశెట్టి రామలక్ష్మి, మహిళా సమైఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్.కే.రంజాన్, బీ.అంజమ్మ, సుజాత, అప్పారావు, చెన్నారావు, శ్రీను, సాయిబాబా, దుర్గారావు, రాజేష్, సీత, ప్రసాద్ పాల్గొన్నారు.

హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాయల

అధ్యక్షుడు రాయల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బుగ్గినేని నాగేశ్వరరావు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 29 : తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్(హెచ్ఎం) అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రాయల వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా బుగ్గినేని నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. హెచ్ఎం సంఘం అధ్యక్షుడిగా వీరస్వామి ఐదోసారి ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మూడోసారి ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా దామాల పుల్లయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా ఏ శైల, ఆర్ వెంకట్రావ్, జీ శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.రాజగంగారెడ్డి, గిరిధర్ వ్యవహరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి, డీఈవో సోమశేఖరశర్మ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన జిల్లా కౌన్సిలర్స్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్‌లో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 29 : టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఖమ్మంరూరల్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి చెందిన కే నవ్యశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. ఈ నెల 27, 28, 29వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా కాప్రా టేబుల్ టెన్నిస్ అకాడమీలో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న నవ్యశ్రీ జిల్లాలోని ఆయా కాలేజీల్లో చదువుతున్న ముగ్గురు బాలికలతోపాటు పాల్గొన్నది. ఈ పోటీల్లో జిల్లా టీం ద్వితీయస్థానం కైవసం చేసుకోగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నవ్యశ్రీని ఆదివారం జిల్లా క్రీడా అధికారి సునిల్‌రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్, పుట్టా శంకర్, క్రిస్టాఫర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఆయేషాబేగంతోపాటు కేజీబీవీ అధ్యాపకులు అభినందించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, MARILA VALAPPIL SUBRAMANYAM CHANGED MY NAME AS MARILA VALAPPIL SUBRAMANYAN S/o. Krishnna, R/o. H.NO.9-1-99/2/A/1, ODDUGUDEM, PALONCHA- 507115, BK DIST. TG
KMM

★I, TIRUKOTA SURYANARAYANA (OLD NAME) R/O. Q.NO.MA-5, 3INCLINE BUNGALOWS AREA CHUNCHUPALLI MANDAL, RUDRAMPUR, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA CHANGED MY NAME AS TIRUKOTI SURYANARAYANA (NEW NAME) S/o. TIRUKOTI VENKANNA
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదాతు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మధిర రూరల్, సెప్టెంబర్ 29: మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి కంపసాటి కొండ (32) అనుమానాస్పద స్థితిలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డు ఏరియాలో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండ గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత గురువారం సాయంత్రం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు మృతున్ని ద్విచక్ర వాహనంపై ఒక చోరీ కేసులో జామీను ఇచ్చేందుకు హైదరాబాద్ తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో ఉన్న కాలువలో పడి మృతి చెందాడని కొండను తీసుకెళ్లిన వారు తెలిపారని కుటుంబ స